క్లుప్తంగా

కట్టమైసమ్మ ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని మినీట్యాంకు బండు సమీపంలోని కట్టమైసమ్మ ఆలయంలో బుధవారం ఆలయకమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి బోనం మొక్కులు చెల్లించారు. ఆలయ పూజారి నాగేశ్వర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు బొడ్డుపల్లి శ్రీను, గండు రంగయ్య, బూతగడ్డ సంపత్, అజయ్, సంతోష్, సతీశ్, రాజేశం, రవి, లక్ష్మీకాంత్, శ్రీనివాస్, సమ్మయ్య, శరత్‌బాబు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసమే షీటీం



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

కమాన్‌పూర్: మహిళలు, విద్యార్థుల రక్షణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం షీటీం పోలీసులను ఏర్పాటు చేసిందని షీటీం సభ్యులు మౌనిక అన్నారు. మండలంలోని జూలపల్లిలో షీటీం ఇన్‌చార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సభ్యురాలు మౌనిక మహిళలకు షీటీంపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై జాగ్రతగా ఉండాలని సూచించారు. ప్రతీరోజు బస్టాండ్లు, కళాశాలల వద్ద షీటీం సభ్యులు పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థులు వేధింపులకు గురైతే 63039 23700 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. సురేశ్, ఏపీఎం శైలజశాంతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధర్మారం: గ్రామపంచాయతీ కార్మికుడు ఆకుల రాజయ్య బుధవారం గుండెపోటుతో మరణించాడు. అతడి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేసి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుబంధు జిల్లా మాజీ సభ్యుడు పుస్కూరి రామారావు, ఎగ్గెల స్వామి, దాడి సదయ్య, రాంబాబు, వెంకటేశం, నాయకులు శ్రీనివాస్, లత, సతీశ్‌రెడ్డి, మల్లారెడ్డి, మాధవరావు, దేవి వంశీ, నళినికాంత్, రాజేందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జీలకుంటవాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న స్వప్నరాణి

ఓదెల: మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన ఎగ్గిడి స్వప్నరాణి కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ అర్థశాస్త్రం విభాగంలో 23వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. తన భర్త శ్రీనివాస్ ప్రోత్సాహంతో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేసినట్లు స్వప్నరాణి తెలిపారు.

విపత్తు నిర్వహణపై సమీక్ష

రామగుండం: వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వివిధ శాఖల అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్‌పటేల్ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో విపత్తు నిర్వహణ చర్యలపై బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో బైరి వేణుమాధవ్, సూపరింటెండెంట్ మామిడాల కరుణాకర్, ట్రాన్స్‌కో ఏఈ ఆశ శంకర్, ఇరిగేషన్ ఏఈఈ నవీన్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్‌కిరణ్, ఏవో కల్వల సతీశ్, ఎంఈవో నాగరత్న ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన దాసరి ప్రణవికి బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు పీఏ రూ.2.50లక్షల ఎల్‌వోసీ పత్రం అందజేశారు. ప్రణవి అనారోగ్యంతో బాధపడుతోంది. సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంత్రి ఆదేశాల మేరకు మంజూరైన ఎల్‌వోసీని హైదరాబాద్‌లో మంత్రి కార్యాలయంలో ప్రణవి తల్లికి అందజేశారు.

ఆషాఢం.. గోరింటాకు సంబరం



సుల్తానాబాద్‌లో గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మహిళలు

సుల్తానాబాద్: ఆషాఢంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ. ఆషాఢమాసంలో ప్రకృతి సిద్ధంగా లభించే గోరింటాకులోని ఔషధ గుణాలతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల గ్రామాల నుంచి గోరింటాకు తెంపుకొని పట్టణాలకు వెళ్లి అమ్మి పలువురు ఉపాధి పొందుతున్నారు. పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం, ఆర్యవైశ్య మహిళలు, సంఘాల ప్రతినిధులు గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భవిష్యత్ తరాలకు గోరింటాకు ఉపయోగం గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో వేడుకలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. గతంలో రోటిలో రుబ్బి గోరింటాకు పెట్టుకునేవారు. వర్షాకాలంలో నీటిలో తడవడంతో కాళ్లు, చేతులకు వచ్చే చర్మ వ్యాధులను తగ్గించడానికి గోరింటాకు యాంటీబయాటిక్‌గా పని చేస్తుంది. గోరింటాకుతో గోళ్లకు అందం రావడమే కాకుండా గోరుచుట్టు వ్యాధులు వంటివి రాకుండా కాపాడుతుంది. అంతేకాకుండా శరీరంలో వేడిని కూడా తీసివేస్తుంది.

నాలుగు లేబర్‌కోడ్‌లు వెంటనే రద్దు చేయాలి



మంథని: ఆర్డీవోకు వినతిపత్రం అందజేత



సుల్తానాబాద్‌లో ర్యాలీ..



రామగుండం: రైల్వేస్టేషన్ ఎదుట కార్మికుల ఆందోళన



యైటింక్లయిన్‌కాలనీ: ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..



ధర్మారం: వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు



ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

పెద్దపల్లిరూరల్/మంథని/సుల్తానాబాద్/రామగుండం/ధర్మారం/కాల్వశ్రీరాంపూర్/కమాన్‌పూర్/ఓదెల/ఎలిగేడు/జూలపల్లి/రామగిరి: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, పలు డిమాండ్లతో కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె చేయాలన్న పిలుపు మేరకు బుధవారం జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్లకు అందజేశారు. కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని, 8గంటల పనిని 10గంటలకు పెంచుతూ విడుదల చేసిన జీవో 282ను రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. సమ్మెకు మద్దతుగా ఇండిపెండెంట్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మద్దతు ప్రకటించారు.

ఎన్టీపీసీ మంచినీటి శుద్ధి కేంద్రం పునఃప్రారంభం



నీరు పట్టుకుంటున్న స్థానికులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు సీఎస్సార్ ద్వారా నిర్మించిన మంచినీటి శుద్ధి కేంద్రాల మరమ్మతు పనులను మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టారు. కార్పొరేషన్ రెండో డివిజన్ న్యూపీకే రామయ్యకాలనీలో గతంలో ఎన్టీపీసీ సంస్థ సీఎస్సార్ నిధులతో నిర్మించిన మంచినీటి శుద్ధి కేంద్రం మూతపడింది. దీంతో స్థానికులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల ఎన్టీపీసీ సంస్థ మంచినీటి శుద్ధి కేంద్రాల మరమ్మతుకు సంస్థ నిధులు విడుదల చేసింది. ఈఈ రామన్ న్యూపీకేరామయ్యకాలనీలోని మంచినీటి శుద్ధి కేంద్రానికి మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. త్వరలోనే నర్రాశాలపల్లె, సాయి సేవాసమితి సమీపంలోని మంచినీటి శుద్ధి కేంద్రాలకు సైతం మరమ్మతు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. వీటికి మరమ్మతు చేసి ఉపయోగంలోకి తీసుకురావడానికి ఎన్టీపీసీ సంస్థ నగరపాలక సంస్థకు రూ.5.50లక్షలు మంజూరు చేసింది. దీంతో కమిషనర్ అరుణశ్రీ ఆదేశాల మేరకు నగరపాలక అధికారులు మరమ్మతు చేపట్టారు. నిధులు విడుదల చేసిన ఎన్టీపీసీ సంస్థకు, మరమ్మతు చేపట్టిన మున్సిపల్ అధికారులకు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేశ్, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఖాజా, జమీల్ అహ్మద్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• సైబర్‌మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి: ఆన్‌లైన్ మోసాలపై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతా వివరాలను అపరిచితులకు చెప్పొద్దని బసంత్‌నగర్ ఎస్సై స్వామి సూచించారు. బసంత్‌నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ఆవరణలో బుధవారం కార్మికులకు సైబర్‌మోసాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైతే 1930 నంబర్‌కు కాల్ చేసి వివరాలు చెప్పాలన్నారు. కానిస్టేబుల్లు అనిల్, సురేశ్, అల్ట్రాటెక్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

• చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఓదెల: మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన మాటేటి రాజేశం (46) వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. పొత్కపల్లి ఎస్సై రమేశ్ కథనం ప్రకారం.. రాజేశం కొంతకాలంగా మద్యానికి బానిసై 8వ తేదీన ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందుతాగాడు. చికిత్సకోసం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి సోదరుడు మాటేటి గణేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• ఐఎన్టీయూసీ సీనియర్ నేత నర్సయ్య కన్నుమూత

గోదావరిఖని/ఫెర్టిలైజర్‌సిటీ: కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీ సీనియర్ నాయకుడు కె.నర్సయ్య (83)మంగళవారం అర్ధరాత్రి కన్నుమూశారు. కొన్నిరోజులుగా అనారోగ్యంతో హన్మకొండ హాస్పిటల్‌లో ఆయన చికిత్స తీసుకుంటున్న క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. కార్మిక నేతగా, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ లీడర్‌గా కార్మికవర్గానికి ఆయన సేవలందించారు. ఆయన మృతిపై మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పలు సంఘాల నాయకులు గుమ్మడి కుమారస్వామి, పి.మల్లికార్జున్, గోపు ఆయిలయ్యయాదవ్ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

• గ్యాస్ లీకై మంటలంటుకొని ఇంట్లో సామగ్రి దగ్ధం

గోదావరిఖనిటౌన్: స్థానిక సీతానగర్‌కు చెందిన పైడిపెల్లి రమేశ్ ఇంట్లో బుధవారం గ్యాస్ లీకై మంటలు చెలరేగి ఇంట్లో సామగ్రి దగ్ధమైంది. రమేశ్ తల్లి సమ్మక్కతో కలిసి బయలికి వెళ్లి వచ్చి డోర్ తీసి చూడగా ఇంట్లో మంటలు చెలరేగాయి. ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో సకాలంలో స్పందించి ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పడంతో చుట్టుపక్కలకు మంటలు వ్యాపించకుండా నియంత్రించారు. ఈ ప్రమాదంలో రూ.1.50లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ స్టేషన్ ఆఫీసర్ పి.లక్ష్మీనారాయణ తెలిపారు.

• 27క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కనుకుల క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం సివిల్ సప్లై, టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై నాయబ్ తహసీల్దార్ రవీందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సుల్తానాబాద్‌కు చెందిన బాకం మహేశ్ ఓదెల మండలంలోని గ్రామాల్లో రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇటుక బట్టీ, రైస్‌మిల్లుల్లో పని చేసే కార్మికులకు ఎక్కువ ధరకు అమ్మేందుకు టాటా మినీ వ్యాన్‌లో తరలిస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న అధికారులు దాడి చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. మహేశ్‌పై కేసు నమోదు చేయడంతో పాటు దాదాపు 27క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసి స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శ్రీనివాస్, బాలసింగ్, ఎఫ్‌ఐ రాజిరెడ్డి ఉన్నారు.

• గ్రామాల్లో ఈజీఎస్ గ్రామసభలు

ఎలిగేడు: మండలంలోని శివపల్లి, ఎలిగేడు గ్రామాల్లో బుధవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏడాదిగా చేపట్టిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసి తయారు చేసిన నివేదికను గ్రామసభ ముందు ఉంచారు. ఉపాధిహామీలో జరిగిన పనులు, సమస్యలపై చర్చించారు. జేఈ రాజ్‌కుమార్, ఏపీవో సదానందం, టీఏ రంజిత్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ కూలీలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

• నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

ఎలిగేడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్‌రావు, ఏపీవో సదానందం తెలిపారు. ఉపాధిహామీ కూలీలు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

• ఉచిత వైద్యశిబిరం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మొట్లపల్లిలో బుధవారం కరీంనగర్ మెడికల్ ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 120 మంది రోగులకు దీర్ఘకాలిక వ్యాధులతో పాటు సీజనల్ వ్యాధులను గుర్తించి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

పాలకుర్తిలో సామాజిక తనిఖీ గ్రామసభ

పాలకుర్తి: మండల కేంద్రంలో బుధవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ మండల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం సభ్యులు వారంరోజులుగా గ్రామాల్లో చేపట్టిన సామాజిక తనిఖీలో వెలుగు చూసిన అంశాలను గ్రామాలవారీగా సభ ముందు నివేదించారు. కొన్ని గ్రామాల్లో జాబ్‌కార్డు మస్టర్లలో కొట్టివేతలు, చేసిన పనుల కొలతల్లో తేడాలు ఉండటాన్ని గమనించి వాటికి సంబంధించిన వివరాలు అధికారులకు వివరించారు. ఏపీడీ సత్యనారాయణ, జిల్లా విజిలెన్స్ అధికారి కొమురయ్య, జిల్లా అంబుడ్స్‌మెన్ శరత్, హెచ్‌ఆర్ మేనేజర్ రమేశ్, ఎంపీడీవో రామ్మోహనచారి, ఏపీవో కొమురయ్య, ఎస్‌ఆర్‌పీ మౌనిక, ఏఈ పీఆర్ రుషికేష్‌తో పాటు కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేట్‌లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణ శివారు రంగంపల్లి విద్యుత్‌సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా గురువారం ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కేజీవీల్ ట్రాక్టర్‌కు జరిమానా

ఎలిగేడు: మండల కేంద్రంలో ఎస్సై సత్యనారాయణ పోలీసు సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై వెళ్తున్న చిన్న గట్టయ్యకు చెందిన కేజీవీల్ ట్రాక్టర్ ఎలిగేడు బీసీ కాలనీలో పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. కేజీవీల్ ట్రాక్టర్‌ను సంబంధిత అధికారులకు అప్పగించి, జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గ్రామాల్లో మహిళా శక్తి సంబరాలు

కమాన్‌పూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళా శక్తి సంబరాలు జరుపుకున్నారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకొని వ్యాపారాలు చేసుకుంటున్న వారిని సన్మానించారు. ఎస్‌హెచ్‌జీ లీడర్లను సన్మానించి వీవో, ఈసీ సభ్యులకు డ్రెస్ కోడ్‌లు పంపిణీ చేశారు. ఏపీఎం శైలజశాంతి, సీసీలు, వీవోలు పాల్గొన్నారు.

జూలపల్లి మండల కేంద్రంలో..

జూలపల్లి: మండల కేంద్రంలోని ఆరు గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. గ్రామ సంఘాలకు, చిన్న సంఘాల సభ్యులకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల స్టిచ్చింగ్ సెంటర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు, వడ్డీలేని రుణాలు, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు చేపట్టిన పలు కార్యక్రమాలను తెలుపుతూ అన్ని సంఘాల సమావేశాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరించారు. యాక్టివ్ వీవో, వోబీలను సన్మానించి బహుమతులు అందజేశారు. ఎంపీవో అనిల్‌రెడ్డి, సీసీ జ్యోతి, కార్యదర్శి పాల్గొన్నారు.

చెరువుకట్ట రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి



రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి చెరువు కట్టపై గుంతలు ఏర్పడి వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డుకు వెంటనే మరమ్మతు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. బీసీ సంఘం నాయకులు బుధవారం చెరువు కట్టను పరిశీలించారు. గర్రెపల్లి నుంచి సాంబయ్యపల్లి, గొల్లపల్లి, నారాయణారావు గ్రామాలకు ఈ చెరువు కట్టపై నుంచి వెళ్లారని తెలిపారు. వర్షాలకు రోడ్డుపై గుంతలు పడి చిత్తడిగా మారిందని, వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకొని చెరువు కట్ట రోడ్డుకు మరమ్మతు చేయాలని కోరారు.



సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గట్టెపల్లి ప్రధాన రోడ్డు వర్షాలకు గుంతలమయం కాగా ప్రయాణం నరకప్రాయంగా మారింది. కురుస్తున్న వర్షాలకు గుంతలు ఏర్పడి నీరు నిలిచి ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజానాయకులు స్పందించి రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

బంద్‌తో వెలవెలబోయిన బొగ్గు గనులు

- ఆర్జీ–3, ఏపీఏలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి



నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాలు

రామగిరి: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణి కార్మిక జేఏసీ పిలుపు మేరకు ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో బుధవారం కార్మికులు ఒక్కరోజు సమ్మె చేశారు. అత్యవసర సిబ్బంది మినహా మిగిలిన కార్మికులంతా సమ్మెలో పాల్గొన్నారు. దీంతో బొగ్గు గనులు వెలవెలబోయాయి. సింగరేణి బొగ్గుగనుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంథని సీఐ రాజుగౌడ్, రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ బందోబస్తు చేపట్టారు.

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

కేంద్ర ప్రభుత్వం కార్మికులపై అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలు, 44 కార్మిక చట్టాలు, నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలంటూ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.

నిలిచిన బొగ్గు ఉత్పత్తి

కార్మికుల సమ్మెతో ఆర్జీ–3, ఏపీఏ డివిజన్లలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఆర్జీ–3 డివిజన్‌లో సుమారు 12వేల టన్నుల ఉత్పత్తికి అంతరాయం కలిగింది. ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, టీబీజీకేఎస్, సీఐటీయూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేయలంటూ ఆయా గనుల వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసనలు తెలిపారు. 90శాతం మంది కార్మికులు హాజరు కాకపోవడంతో కార్మికులు సుమారు రూ.కోటి 8 లక్షల జీతాలు నష్టపోయినట్లు అధికారులు అంచనా వేశారు. కాంట్రాక్టు కార్మికులు కూడా సమ్మెలో పాల్గొన్నారు.

కుక్కల వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్‌కు చర్యలు



యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్

కోల్‌సిటీ: నగరపాలక సంస్థలోని మల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను బుధవారం డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పరిశీలించారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డిప్యూటీ కమిషనర్ ఈ సెంటర్‌ను సందర్శించారు. కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ కొనసాగించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. స్థానిక అడ్డగుంటపల్లి వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్‌పై అవగాహన కల్పించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, నాగభూషణం, కుమారస్వామి, మెప్మా సీవో శమంతకమణి పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు



సుల్తానాబాద్‌లో జెండా ఆవిష్కరణ



జూలపల్లిలో..



కాల్వశ్రీరాంపూర్‌లో..



ధర్మారం: జెండా ఎగురవేస్తున్న ఏబీవీపీ నాయకులు

సుల్తానాబాద్: విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఏబీవీపీ ముందు వరుసలో ఉందని ఏబీవీపీ నగర కార్యదర్శి మెరుగు సిద్ధార్థ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. వినయ్, ప్రకాశ్, కార్తీక్, సంజయ్, హరీశ్, సాయి, వెంకటేశ్, మహేశ్, రాఘవ, విష్ణు, జస్వంత్, నిశాంత్, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ అంబేడ్కర్ చౌరస్తాలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ ప్రవీణ్ ఏబీవీపీ జెండా ఎగురవేశారు. ఎస్‌ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ రిషి, ఏబీవీపీ పూర్వ కార్యకర్త సంపత్, ప్రసన్న, వేదవ్యాస కరస్పాండెంట్ ఉమామహేశ్వర్‌రావు పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో జెండావిష్కరణ చేశారు. ఏబీవీపీ కోకన్వీనర్ ఓమేశ్, ఎస్‌ఎఫ్‌ఎస్ కోకన్వీనర్ సందనవేని ఓమేశ్, హరీశ్, శ్రవణ్, మహిపాల్, సృజన్ పాల్గొన్నారు.

ధర్మారం: మండల కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం అఖిల భారత విద్యార్థి పరిషత్ ధర్మారం నగరశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. నగర కార్యదర్శి ఆకుల వంశీ ఏబీవీపీ జెండాఎగురవేశారు. ఏబీవీపీ ఉపాధ్యక్షులు సంతోష్, అవినాష్, సంయుక్త కార్యదర్శి జశ్వంత్, మనోజ్, నాయకులు చందు, ఆకాశ్, అజయ్, రాజు పాల్గొన్నారు.